క్లుప్తంగా

చీరలు, దుప్పట్ల పంపిణీ



వృద్ధులకు చీరలు, దుప్పట్లు అందజేస్తున్న త్రిమూర్తిస్వామి

తుని రూరల్: ఎస్.అన్నవరం గ్రామంలో తుని సిటీ కేబుల్ ఎండీ చోడిశెట్టి త్రిమూర్తిస్వామి పేదలకు, వృద్ధులకు చీరలు, దుప్పట్లను పంపిణీ చేశారు. సోమవారం చోడిశెట్టి లోవరాజు దంపతులు జ్ఞాపకార్థం తన కుమారులు త్రిమూర్తిస్వామి, బాబూరావు, రాము 300 మంది పేదలకు, వృద్ధులకు చీరలు, దుప్పట్లను అందజేశారు. త్రిమూర్తిస్వామి మాట్లాడుతూ తమ తల్లిదండ్రుల పేరుతో చేస్తున్న పర్యావరణ పరిరక్షణ, విద్య, ఇతర సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయనున్నట్లు తెలిపారు. హేమంత్ శంకర్, లోవరాజు, కృష్ణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ప్రత్తిపాడులో ఆర్‌ఎస్‌ఎస్ సమావేశం

ప్రత్తిపాడు: గ్రామాల్లో సమరసత భావ నిర్మాణానికి రాష్ట్రీయ స్వయం సేవక్ (ఆర్‌ఎస్‌ఎస్) సభ్యులు కృషి చేయాలని పూర్వ ఉభయ గోదావరి జిల్లాల కార్యాకరణి సభ్యుడు శివయ్య పిలుపునిచ్చారు. ప్రత్తిపాడు రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం సాయంత్రం ఆర్‌ఎస్‌ఎస్ శాఖ నిర్వహించిన ×సంక్రాంతి₹ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఆర్‌ఎస్‌ఎస్ కార్యనిర్వాహణ ముఖ్య శిక్షక్ మదినే పవన్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ ఖండ సంఘచాలక్ ముక్కు సుబ్రహ్మణ్యం, ఖండ శరీరక్ ప్రముఖ్ రమేష్, విశ్రాంత ఉపాధ్యాయుడు జంధ్యం సుబ్బారావు, బీజేపీ నాయకుడు శింగిలిదేవి సత్తిరాజు, ఎస్వి జగన్నాథరాజు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా వరి నాట్లు



కిర్లంపూడిలో వరినాట్లు వేస్తున్న కూలీలు

కిర్లంపూడి: రబీసాగు పనులు చురుగ్గా సాగుతున్నాయి. రైతులు వరి నాట్లు వేసే పనుల్లో బిజీగా ఉన్నారు. పలు గ్రామాల్లో దమ్ములు చేసి వరి నాట్లు వేయగా మరికొంత మంది రైతులు వెదజల్లుకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. మండలంలోని 2వేల ఎకరాలకు పైగా రైతులు వరి సాగు చేస్తున్నారు. ఇప్పటికే రబీ ఆలస్యం కావడంతో పండగ రోజైనా సోమవారం కూడా బీహార్ కూలీలతో వరి నాట్లు వేస్తున్నారు.

రెండు బైకుల ఢీ : ఇద్దరికి గాయాలు

జగ్గంపేట: జె.కొత్తూరు, రాజపూడి గ్రామాల మధ్యలో వేగంగా వస్తున్న రెండు బైకులు ఢీకొనడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వారిని 108లో జగ్గంపేట ఆసుపత్రికి తరలించారు.

ఆటో బోల్తా...

కిర్లంపూడి: గోనేడ గ్రామ శివారులో ఆటో బోల్తా పడి ముగ్గురికి గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం ప్రకారం.. సోమవారం పెద్దాపురం మండలం మల్లం గ్రామానికి చెందిన పలువురు గండేపల్లి మండలం మూరారి దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుని తిరిగి వస్తున్నారు. గోనేడ రోడ్డు నిర్మాణం పనులు నిమిత్తం తీసిన గోతులో ఆటో అదుపు తప్పి బొల్తా పడడంతో లోపల ఉన్న బుర్ర రాజు, గండ్రోతుల భవానీ, పోలం లక్ష్మికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108కు సమాచారం అందించగా క్షతగాత్రులను పెద్దాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని తెలిపారు.



గోపాలపట్నం జరిగిన పోటీల్లో వేసిన ముగ్గు



పాత కొత్తూరులో ముగ్గుల పోటీలను తిలకిస్తున్న గ్రామస్తులు



గోకవరంలో గోవుకు పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



సాంస్కృతిక కార్యక్రమంలో చిన్నారులు



తిరుమాలిలో ముగ్గులు పరిశీలిస్తున్న గ్రామస్తులు

సంతోషంగా.. సంక్రాంతి పండగ..

- ఘనంగా పల్లెల్లో పెద్ద పండగ
- కళకళలాడిన గ్రామాలు



తిరుమాలిలో హరిదాసును సన్మానిస్తున్న గ్రామపెద్దలు

ఏలేశ్వరం: తెలుగు వారి సంప్రదాయ పండగైన సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. అందరూ సంతోషంగా గడిపారు. గ్రామాలన్నీ కళకళలాడాయి. కుటుంబ సమేతంగా వివిధ రకాల పిండి వంటలు, ఆహార పదార్థాలు తయారు చేసి సహపంక్తి భోజనాలు చేశారు. ఆటపాటలతో సరదాగా గడిపారు. అమ్మవార్లకు, పెద్దలకు పూజలు నిర్వహించారు. సంక్రాంతి వేడుకలు తుని, ప్రత్తిపాడు, జగ్గంపేట నియోజకవర్గాల్లో ఘనంగా జరిగాయి. ఏజెన్సీ గ్రామాల నుంచి అనేక మంది రావడంతో ఏలేశ్వరం కిటకిటలాడింది. పట్టణంలోని బాలాజీచౌక్ వద్ద జనం సందడి నెలకొంది. ప్రతి ఏడాదిలా సంక్రాంతికి కోడి పందేలు నిర్వహించారు.

తిరుమాలిలో ముగ్గుల పోటీలు : తిరుమాలి గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యుడు పసల సూరిబాబు, కోరుకొండ నూకరాజు ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. విజేతలకు సోఫాసెట్, డైనింగ్ టేబుల్, డ్రెసింగ్ టేబుల్ బహుమతులుగా అందజేశారు. అనంతరం హరిదాసును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

గండేపల్లి: కె.నాయకంపల్లిలో సంక్రాంతి సంబరాలు వేడుకగా జరిగాయి. పిల్లలు, పెద్దలు వయస్సుతో నిమత్తం లేకుండా అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని ఉత్సాహంగా గడిపారు. వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి, గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. వివిధ ప్రాంతాల్లో ఉన్న వారందరూ గ్రామానికి వచ్చి సంబరాలు జరుపుకొంటామని నిర్వాహకులు తెలిపారు.

గోకవరం: సంక్రాంతి పండుగలో మూడో రోజు వచ్చే కనుమ పండగను మండల ప్రజలు సోమవారం ఘనంగా జరుపుకొన్నారు. రైతులు పాడి పశువులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇళ్లల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు.

బత్తుల వారి సంబరాలు

గోకవరానికి చెందిన బత్తుల వారి కుటుంబ సభ్యులు ఏటా సంక్రాంతికి ఒక చోట చేరి పండగను ఘనంగా జరుపుకొంటున్నారు. ఈ ఏడాది సైతం స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో నాలుగు రోజుల పాటు వీరంతా చేరి సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకొన్నారు. చిన్నా, పెద్దా కలిపి సుమారు వంద మంది ఈ కార్యక్రమంలో పాల్గొని ఆటపాటలతో సందడి చేశారు.

శంఖవరం: మండలంలోని సంక్రాంతి సందర్భంగా రంగవల్లి, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. కత్తిపూడి, పాత కొత్తూరులో యువత ఆధ్వర్యంలో రంగవల్లి పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

తొండంగి: మండలంలోని ప్రజలు సంక్రాంతి వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. గోపాలపట్నంలో నేరేళ్లమ్మ ఆలయం కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలు గ్రామానికి చెందిన సీహెచ్ వరలక్ష్మి, వై.శిరీష, సీహెచ్ అరుణ, సీహెచ్ అమృత, వి.మహాలక్ష్మిలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థ, కన్సోలేషన్ బహుమతులు అందజేసినట్టు ఆలయ నిర్వాహక కమిటీ సభ్యుడు యడ్ల శ్రీనివాస్ తెలిపారు. విజేతలకు గ్రామపెద్దలు, కమిటీ సభ్యులు బహుమతులు అందజేశారు. పెరుమాళ్లపురం బుచ్చియ్యపేటలో మెగా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించగా పలు గ్రామాలకు చెందిన జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. విజేతలకు నిర్వాహక కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు కలిసి బహుమతులు అందజేశారు.

క్రీడలతో మానసికోల్లాసం

ప్రత్తిపాడు రూరల్: క్రీడలతో మానసికోల్లాసం పెంపొందుతుందని వైఎస్సార్ సీపీ మండల నేత రామిశెట్టి చినబాబు అన్నారు. ఒమ్మంగిలో స్థానిక మదర్ అండ్ సన్ యూత్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలకు వైఎస్సార్ సీపీ నాయకులు రామిశెట్టి చినబాబు, సత్యంశెట్టి సీతబాబు, సొసైటీ చైర్మన్ కొప్పన గంగారావుల ముఖ్యఅతిథులుగా హాజరై, క్రీడా పోటీలను ప్రారంభించారు. విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. కనుమ సందర్భంగా తప్పెట గుళ్ల కళాకారులు తాడిపెద్దుతో గ్రామాల్లో సువారాట ఆడారు. పాడి పశువులు, ఎడ్లను ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్లకు నైవేద్యాన్ని సమర్పించుకొన్నారు.

ఘనంగా పాదాలమ్మ అమ్మవారి ఉత్సవాలు

ప్రత్తిపాడు: మడలంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. స్థానిక జాతీయ రహదారిపై ఉన్న పాదాలమ్మ అమ్మవారి ఉత్సవాలు కనుమ రోజునే ప్రారంభమవుతాయి. రెండు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలను ఆలయ కమిటీ చైర్మన్ యాళ్ల విశ్వేశ్వరరావు సోమవారం ప్రారంభించారు. పాదాలమ్మ అమ్మవారిని భక్తులు దర్శించుకుని, మొక్కులు చెల్లించారు. జాతర కారణంగా హైవేపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. ప్రత్తిపాడు పోలీసులు, జాతీయ రహదారి మెయింటినెన్స్ సిబ్బంది ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

కిర్లంపూడి: గ్రామంలో తిరునాళ్లు ఘనంగా నిర్వహించారు. మూడు రోజుల పాటు జరిగిన తిరునాళ్లకు స్థానికులతో పాటు పరస గ్రామాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చారు.



ప్రత్తిపాడు పాదాలమ్మ ఆలయం వద్ద భక్తుల కోలాహలం



సీహెచ్‌వీ పదాలపురంలో హరిదాసును సత్కరిస్తున్న గ్రామస్తులు



పెద్దిపాలెంలో తాడి పెద్దుతో ఆడుతున్న తప్పెటగుళ్ల కళాకారులు

రౌతులపూడి: రౌతులపూడిలో పలువురు యువకులు 'మేము సైతం' పేరుతో స్థానిక సీహెచ్‌సీలో రోగులకు రొట్టెలు, పండ్లు, భోజనం అందించారు. సీహెచ్‌వీ పదాలపురంలో గ్రామ పెద్దలు సమక్షంలో నెల రోజుల పాటు హరినామ కీర్తనలతో అలరింపజేసిన హరిదాసును సత్కరించారు.

రావులమ్మ జాతర మహోత్సవాలు ప్రారంభం



రావులమ్మకు సారె తీసుకెళుతున్న మహిళలు

జగ్గంపేట: గ్రామ దేవత రావులమ్మ తల్లి జాతర మహోత్సవాలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. సంక్రాంతి వెళ్లిన తరువాత రోజు నుంచి నెల రోజుల పాటు అమ్మవారికి గ్రామస్తులు నైవేద్యాల సమర్పిస్తారు. రాజకీయ నాయుకులు సైతం ఏ కార్యం చేపట్టిన అమ్మవారిని దర్శించుకుని ప్రారంభిస్తారు. గ్రామంలో ఎవరి ఇంటిలో ఏ శుభకార్యక్రమం తలపెట్టిన అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటారు. అంత ప్రసిద్ధి చెందిన రావులమ్మ తల్లికి సంక్రాంతి దాటిన తరువాత రోజు నుంచి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఆ రోజు ఆ పేటకు చెందిన వారు, ప్రతి ఒక్కరూ ఉపవాసాలు ఉండడి, ప్రసాదాలు తయారు చేసి, బళ్ల వేషాలు వేయడం, ఊరేగింపుగా గ్రామంలో తిరిగి స్థానిక రావులమ్మనగర్‌లోని అమ్మవారి గుడికి చేరుకుని మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. గ్రామానికి చెందిన గెద్దపేట, శెట్టిబలిజీపేట, మంత్రిమొక్కవీధి, సంఘం ఆఫీసు, పద్మనాభనగర్ ఇలా పలు ప్రాంతాల వారు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహిస్తారు. ఈ సంబరాలలో వేసే పులివేషాలు, కోయడాన్సులు, శక్తిరూపం, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, బళ్లవేషాలు అందరిని ఆకట్టుకుంటాయి. కరోనా కారణంగా గత రెండు సంవత్సరాలు అమ్మవారి ఉత్సవాలు అంతంతమాత్రంగా జరిగాయి. ఈ ఏడాది అమ్మవారి జాతర అంగరంగ వైభవంగా జరిపేందుకు ఏర్పాట్లు చేసినట్టు ఆలయ నిర్వాహకులు జీను రాంబాబు తెలిపారు. సోమవారం జాతర సందర్భంగా తల్లి గరగలు, కోలాటం, శక్తివేషాలు, కోయిడ్యాన్సులు తదితర కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. జాతర సందర్భంగా ఆలయ ప్రాంతాన్ని విద్యుద్దీపాలతో సుందరంగా అలంకరించారు.

రావులమ్మకు సారె సమర్పణ : స్థానిక పద్మానాభనగర్‌కు చెందిన ఆకుల సూర్య అప్పారావు దంపతులు అమ్మవారికి పసుపు కుంకమ, ఆభరణాలతో సారెని సమర్పించారు. రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ దంపతులు, కాకినాడ జిల్లా పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్ దంపతులు రావులమ్మ తల్లి దర్శించుకుని, పూజలు చేశారు.

సంప్రదాయ పండగలతో ఆనందమయం

సంబరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే పర్వత



ఏలూరులో సంబరాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పర్వత శ్రీపూర్ణ చంద్ర ప్రసాద్



రైజింగ్ రాజ్ బృందం చేస్తున్న ప్రదర్శన

ప్రత్తిపాడు: పండగలు సంప్రదాయబద్ధంగా నిర్వహించడం వల్ల ఆహ్లాదకర వాతావరణం ఏర్పడుతుందని, అందరూ ఆనందంగా ఉంటారని ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ అన్నారు. ఏలూరు గ్రామంలోని దాడిశెట్టి సత్యనారాయణ ప్రాంగణంలో దాడిశెట్టి అనంతబాబ్జి ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలను ఎమ్మెల్యే పర్వత ప్రారంభించారు. గ్రామంలో రంగవల్లుల పోటీలు నిర్వహించారు. ఏలూరు యువశక్తి యూత్ నిర్వహించిన 8వ సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. సంబరాలతో పాటు మహనీయుల ఫొటో ఎగ్జిబిషన్‌ను, కబడ్డీ పోటీలను ఎమ్మెల్యే పర్వత ప్రారంభించారు. క్రీడాకారులను ఎమ్మెల్యే పర్వత పరిచయం చేసుకుని, కోర్టును ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జెడ్పీటీసీ బెహరా రాజరాజేశ్వరి, ఎంపీటీసీలు దాడిశెట్టి రాణి చక్రధర్, పిల్లా కొండలరావు, సర్పంచ్ ఏపూరి రామరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బెహరా దొరబాబు, మాజీ సర్పంచ్ జామి మాణిక్యం, కొట్టేటి రాయుడు, సీఐటీయూ నాయకుడు రొంగల ఈశ్వరరావు, యువశక్తి యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న బుల్లితెర నటులు: దాడిశెట్టి అనంతబాబ్జి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో బుల్లితెర నటుడు రైజింగ్ రాజ్ బృందం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రైజింగ్ రాజ్, దొరబాబు, తన్మయి, శాంతికుమార్ బృందం తమ జబర్దస్త్ ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంది.

కాలువలు అధ్వానం



ఆక్రమణకు గురైన ప్రధాన కాలువ

ఏలేశ్వరం: సుమారు ఆరు వేల ఎకరాలకు పైగా సాగునీరు అందిస్తున్న తిమ్మరాజు చెరువు ప్రధాన కాలువలు అధ్వానంగా ఉన్నాయి. కాలువల్లో తుప్పలు పెరిగిపోవడంతో దిగువ ప్రాంతాలకు సాగునీరు అందక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఏలేశ్వరం నుంచి తిరుమాలి వరకూ సుమారు నాలుగు కిలోమీటర్లు పొడవున్న కాలువలో తుప్పలు పెరిగిపోయి దిగువ ప్రాంతాలకు నీరు అందడం లేదు. కాలువలు గతంలో నాలుగు మీటర్ల వెడల్పు, ఐదడుగుల లోతు ఉండేవి. ఇరిగేషన్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం, కాలువల్లో చెత్తను తొలగించకపోవడంతో పూడుకుపోయాయి. దీనిపై రైతులు అనేక సార్లు ఆందోళనలు చేపట్టిన అధికారుల్లో స్పందన లేదు.

ఆక్రమణల్లో కాలువలు : పట్టణంలోని ప్రధాన కాలువలు ఆక్రమణ చెరలో ఉన్నాయి. కాలువను ఆనుకుని ఉన్న దుకాణాదారులు, ఇళ్ల యజమానులు తమ ఇష్టానుసారం నిర్మాణాలు చేపట్టారు. కాలువ రక్షణ గోడలపై కల్వర్టులు నిర్మించారు. దీనిపై అనేక సార్లు రైతులు సంబంధిత అధికారులను నిలదీసిన ఫలితం కానరాలేదు. దీనిపై ఉన్నతాధికారులు విచారణ నిర్వహించి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

రత్నగిరిపై గోపూజోత్సవం



గోవుకు పూజలు చేస్తున్న పండితులు, అధికారులు

అన్నవరం: కనుమ పండగ సందర్భంగా సోమవారం రత్నగిరి సత్యదేవుని సన్నిధిన గోపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం తొమ్మిది గంటలకు సత్యదేవుడు, అనంతలక్ష్మీ సత్యవతీదేవి అమ్మవార్లను పల్లకీలో ఊరేగించి, తూర్పు రాజగోపురం వద్దకు తీసుకువచ్చారు. అక్కడ పూజలు చేశారు. గోవులకు పూజలు చేసి, వాటికి బియ్యం, బెల్లం తినిపించారు. అనంతరం సత్యదేవుడు, అమ్మవార్లకు నీరాజన మంత్ర పుష్పాలు సమర్పించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ పూజలను దేవస్థానం వేదపండితులు ముష్టి కామశాస్త్రి, గొల్లపల్లి ఘనాపాఠీ, యనమండ్ర శర్మ ఘనాపాఠీ, శివ ఘనాపాఠీ, ప్రధానార్చకులు ఇంద్రగంటి నర్సింహమూర్తి, కోట శ్రీనివాస్, కల్యాణ బ్రహ్మ చామర్తి కన్నబాబు, వ్రత పురోహితులు అంగర సతీష్‌శర్మ, పాలంకి పట్టాభి తదితరులు నిర్వహించారు. సప్తగోకులంలోని గోవులకు కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ పూజల్లో రిసెప్షన్ ఏఈఓ, పీఆర్వో డీవీఎస్ కృష్ణారావు, వ్రతాల సూపరింటెండెంట్ బలువు సత్యశ్రీనివాస్, రిసెప్షన్ సీనియర్ అసిస్టెంట్ పి.లక్ష్మీనారాయణ, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ కార్యాలయము, కాకినాడ జిల్లా

గుడ్‌విల్ ఆక్షన్ షార్ట్ టెండర్ నోటీసు

టెండరు నోటీసు నెం.01బి /.జి.క్రీ.ప్రా.సం./కాకినాడ జిల్లా/ తుని/దుకాణముల సముదాయము/2022-22 ది.13/01/2023

జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, కాకినాడ వారి ఆదీనములో గల క్రీడా వికాస కేంద్రం, తుని నందు నూతనముగ నిర్మాణము కాబడిన 6 దుకాణములను గుడ్ విల్ బహిరంగ వేలము ద్వారా నెలవారి అద్దె ప్రాతిపదికన ఇచ్చుటకు నిర్ణయించడమైనది.

టెండరు షెడ్యూలు ది.17/01/2023 నుండి ది.30/01/2023, సా. 5 గంటల వరకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ కార్యాలయము, కాకినాడ నందు రూ.2360/-లు డి.డి.ని సమర్పించి సదరు షెడ్యూలును పొందగలరు. ప్రతి దుకాణమునకు విడివిడిగా షెడ్యూల్‌ను పొందగలరు.

పూర్తి చేసిన దరఖాస్తులను కార్యాలయ పనిదినములు పనివేళలలో సమర్పించవలసిన చివరి తేది.31/1/2023 సా।। 5.00 గంటలలోపు గుడ్‌విల్ బహిరంగ వేలము తేది.01/02/2023 ఉదయం 11.00 గంటలకు.

బహిరంగ వేలము ప్రదేశము: క్రీడా వికాస కేంద్రము, క్రీడా ప్రాంగణము, తుని

DD in favour of "District Sports Authority, Kakinada"

ఇతర వివరములకు సంప్రదించవలసిన నెం.:

8919642248 / 9985113210

సం./- కలక్టరు & ఛైర్మన్

జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, కాకినాడ జిల్లా

ముగ్గుల పోటీల్లో బంగారం, వెండి గెలుచుకున్న మహిళలు



ముగ్గుల పోటీలో ద్వితీయ బహుమతి పొందిన అప్పలనర్సకు వెండి గిన్నె అందజేస్తున్న రాధిక, కనకమహాలక్ష్మి

అన్నవరం: కనుమ పండగ సందర్భంగా సోమవారం సాయంత్రం స్థానిక వెలంపేట రామాలయం వద్ద కొప్పుల వెలమ యూత్ నిర్వహించిన రంగ వల్లుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 153 మంది మహిళలు పాల్గొన్నారు. అంచనాకు మించి మహిళలు పాల్గొనడంతో ముగ్గులతో ప్రాంగణమంతా శోభాయమానంగా మారింది. ఈపోటీలో ప్రథమ బహుమతి ఎస్.చంద్రకళ సాధించగా, ఆమెకు గత నెలలో రైలు ప్రమాదంలో మృతి చెందిన విద్యార్థిని మెరపల శశికళ జ్ఞాపకార్థం పావు తులం బంగారు ఉంగరాన్ని బహూకరించారు. రెండో బహుమతిని సిరిపురపు అప్పలనర్స, లక్ష్మి కైవసం చేసుకున్నారు. వారికి వెండి గిన్నెలు అందజేశారు. మూడో బహుమతిని గొల్లు అనిత, కోళ్ల రమాదేవికి కుక్కర్లు బహూకరించారు. మెరపల షర్మిస్మాసిరి, బండారు నక్షత్ర వేసిన ముగ్గులకు కన్సోలేషన్ బహుమతి వచ్చింది. వారికి ఎల్ఈడీ టీవీ బహూకరించగా వారు దానిని గ్రామ శివార్లలోని శాంతివర్ధిని మానసిక వికలాంగుల పాఠశాలకు అందజేశారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న అందరికీ బహుమతులు అందజేసినట్టు నిర్వాహకులు తెలిపారు.ఈ పోటీలకు న్యాయమూర్తులుగా ఉపాధ్యాయురాలు రాధిక, నాగాభట్ల కనక మహాలక్ష్మి వ్యవహరించారు.

గుండాట శిబిరాలపై దాడులు



తుని రూరల్‌లో గుండాట బోర్డులను స్వాధీనం చేసుకుంటున్న సీఐ సన్యాసిరావు, ఎస్సై బాలాజీ



గుండాట శిబిరంపై ప్రత్తిపాడు పోలీసుల దాడి

ప్రత్తిపాడు: సంక్రాంతిని పురస్కరించుకుని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన కోడి పందేలు, గుండాటలపై ఆది, సోమవారాల్లో దాడులు నిర్వహించి, 14 మందిపై కేసులు నమోదు చేశారు. స్థానిక ఎస్సై కె.సుధాకర్ కథనం ప్రకారం.. మండలంలోని ఏలూరు, ఒమ్మంగి, గజ్జనపూడి, పెద్దిపాలెం, ఉత్తరకంచి, ధర్మవరం గ్రామాల్లో కోడి పందెలు, గుండాట తదితర జూద శిబిరాలపై దాడులు చేసి ఎనిమిది సంఘటనల్లో 14 మందిపై కేసులు నమోదు చేశామన్నారు. ఈ కేసుల్లో ఎనిమిది పందెం కోళ్లు, పది కత్తులు, రూ.4 వేలు నగదు స్వాధీనం చేసుకున్నామని ఎస్సై తెలిపారు.

తుని మండలంలో 24 మంది అరెస్టు

తుని రూరల్: మండలంలో వివిధ గ్రామాలో కోడి పందేలు, గుండాట శిబిరాలపై రూరల్ పోలీసులు దాడులు చేశారు. సోమవారం రూరల్ సీఐ ఎ.సన్యాసిరావు, ఎస్సై ఎ.బాలాజీ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు చేసి కోడి పందేలు ఆడుతున్న 14 మంది, గుండాట ఆడుతున్న పది మందని అరెస్టు చేశారు. వీరి నుంచి 14 కోళ్లు, 14 కత్తులు స్వాధీనం చేసుకున్నట్టు రూరల్ ఎస్సై బాలాజీ తెలిపారు. రూ.2600 నగదు సీజ్ చేశామన్నారు.

పట్టణంలో 20 మంది అరెస్టు

తుని: పట్టణ పరిధిలో కోడి పందేలు, గుండాట ఆడుతున్న 20 మందిని అరెస్టు చేసినట్టు పట్టణ సీఐ నాగదుర్గాప్రసాద్ తెలిపారు. సోమవారం పట్టణ ఎస్సై సతీష్, సిబ్బందితో కలిసి శిబిరాలపై దాడి చేశామన్నారు. 12 కోళ్లు, 12 కత్తులు, రూ.వెయ్యి నగదు స్వాధీనం చేసుకున్నామని, పది కేసులు నమోదు చేసినట్టు సీఐ వివరించారు.

Indian Bank

ఇండియన్ బ్యాంక్

కాకినాడ బ్రాంచ్

37-1-7/2, గోల్డ్ మార్కెట్ సెంటర్, మెయిన్ రోడ్, కాకినాడ - 533001.

ఫోన్: 0884-2376001. ఫ్యాక్స్: 0884-2371445. ఈ-మెయిల్: kakinada@indianbank.co.in

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

అనుబంధం - 4 (రూల్ - 8 (1))

[illegible] 2002 [illegible] 2002 [illegible] రూ.18,11,697/- [illegible] తేది.06-07-2022 [illegible]

[illegible] తేది. 10-01-2023 [illegible]

[illegible] రూ.18,11,697/- [illegible]

[illegible]

షెడ్యూలు

[illegible]

స్థిరాస్తి వివరములు

[illegible] 254.73 [illegible] 212.98 [illegible]

[illegible] 477.81 [illegible] 399.49 [illegible]

తేది : 10-01-2023 సం/-అధీకృత అధికారి

ప్రదేశం : కాకినాడ ఇండియన్ బ్యాంక్